# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 118 గుంటూరు, గురువారం 08- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





## ఏపీలో నయా "వాటర్ వే"...

## పోలవరం నుండి విశాఖపోర్టు వరకు జల రవాణా కాలువ

**అమరావతి, జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే విధంగా పోలవరం ప్రాజెక్టు ద్వారా జలరవాణా రంగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి విశాఖపట్నం పోర్టు వరకు ప్రత్యేకంగా ఒక 'నావిగేషన్ కెనాల్ణ (నౌకాయాన కాలువ) నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కాలువ ద్వారా కేవలం సాగునీరు మాత్రమే కాకుండా, భారీ ఎత్తున వస్తువుల రవాణాకు కూడా మార్గం సుగమం కానుంది. ప్రాజెక్టు రూపకల్పన సమయంలోనే తన ముందుచూపుతో ఈ నావిగేషన్ అంశాన్ని ప్రణాళికలో చేర్చినట్లు సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ జలరవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తే పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు మహారాష్ట్రల నుంచి వచ్చే వాణిజ్య ఉత్పత్తులను భద్రాచలం మీదుగా నేరుగా జలమార్గం ద్వారా విశాఖ పోర్టుకు చేర్చవచ్చు. దీనివల్ల రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గడమే కాకుండా, విదేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియ మరింత సులభతరం మరియు వేగవంతం అవుతుంది. రోడ్డు, రైలు మార్గాలపై ఒత్తిడి తగ్గి, పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థకు ఇది నాంది పలుకుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్రాష్ట్ర వాణిజ్యంలో ఏపీ కీలక పాత్ర పోషించేలా ఈ కాలువ సహాయపడనుంది.

అంతేకాకుండా, ఈ కాలువ నిర్మాణం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాలకు సైతం భారీ ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యలలో ఒకటిగా ఉంది. అటు పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేస్తూనే, ఇటు వ్యవసాయ రంగాన్ని పురోగతి పథంలో నడిపించేందుకు ఈ కెనాల్ ఉపయోగపడుతుంది. జలరవాణా మరియు సాగునీరు రెండింటినీ సమన్వయం చేస్తూ ఈ బహుళార్థసాధక ప్రాజెక్టును ముందుకు



తీసుకెళ్తామని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నావిగేషన్ కెనాల్ ఒక గేమ్ ఛేంజర్‌గా మారుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పోర్టుల అనుసంధానం ద్వారా ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది గొప్ప ఊతాన్ని ఇస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి పోలవరం ప్రాజెక్టును కేవలం ఒక జలాశయంగానే కాకుండా, రాష్ట్ర ప్రగతికి ఒక ఇంజిన్ లాగా మార్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.

## సముద్రం పాలు కావాల్సిన నీటినే వాడుకుంటున్నాం..

### గోదావరి జలాల వివాదంపై మంత్రి లోకేశ్ స్పష్టత



**జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలంగాణ సరిహద్దులు దాటి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చే గోదావరి జలాలను మాత్రమే తమ రాష్ట్ర అవసరాల కోసం వినియోగించుకుంటామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నల్లమలసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై పొరుగు రాష్ట్రం వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను ఆయన తోసిపుచ్చారు. ఎగువన ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు తాము ఎలాంటి అడ్డంకులు సృష్టించడం లేదని, అక్కడి అవసరాలు తీరిన తర్వాత దిగువకు వచ్చే నీటిపైనే ఏపీ దృష్టి పెట్టిందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా నీటి తరలింపు ప్రక్రియ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

2లో

## ఆర్థిక మంత్రి పేరిట వైరల్ అవుతున్న పెట్టుబడి వీడియోలు నకిలీవని వెల్లడి

**జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతో కొన్ని నకిలీ పెట్టుబడి వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ విషయంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో యొక్క ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. నిర్మలా సీతారామన్ కొన్ని పెట్టుబడి పథకాలకు ప్రచారం చేస్తున్నట్లుగా వైరల్ అవుతున్న వీడియోలు వాస్తవం కాదని తెలిపింది.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోలు నకిలీవని, కేంద్ర ప్రభుత్వం కానీ, ఆర్థిక మంత్రి కానీ ఎలాంటి పెట్టుబడి పథకాలను ప్రోత్సహించడం లేదని పేర్కొంది. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక పోర్టల్స్, ఆర్బీఐ, సెబీ వంటి నియంత్రణ సంస్థల ద్వారా ధృవీకరించుకోవాలని సూచించింది.నిర్మలా సీతారామన్ పెట్టుబడి సూచనలు చేస్తున్నట్లుగా కనిపించే లింక్స్‌ను క్లిక్ చేసే ముందు వాటిని పరిశీలించాలని సూచించింది. ఎవరితోనూ వ్యక్తిగత



వివరాలు, ఓటీపీ, బ్యాంకింగ్అబశ్రీశ్రీ సంబంధిత సమా చారాన్ని పంచు కోవ ద్దని ప్రజలను హెచ్చ రిం చింది.



## పవన్ కళ్యాణ్‌ను కలిసిన మధ్యప్రదేశ్ ఎంపీ..

## పుంగనూరు నేతలపై ఫిర్యాదు



**జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పుంగనూరులో మధ్యప్రదేశ్ వాసుల సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికార యంత్రాంగం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాష్ట్రాలు, ప్రాంతాలు వేరువేరైనా మనమంతా భారతీయులమని.. ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. స్థానికేతరుల పేరుతో అనుమతులు ఉన్నా పనులు చేయకుండా అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అసలు విషయానికి వస్తే.. బుధవారం రోజున వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాండ్లా

2లో

### వైసీపీ ఎమ్మెల్యేల విషయంలో ఎథిక్స్ కమిటీ

## కీలక నిర్ణయం

**జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలు చేపట్టేందుకు ఎథిక్స్ కమిటీ సిద్ధమవుతోంది. అయితే అసెంబ్లీ సమావేశాలకు రాని ఎమ్మెల్యేలకు తొలుత నోటీసులు ఇవ్వాలని.. నోటీసులపై వారి నుంచి వివరణ తీసుకోవాలని నిర్ణయించింది.

2లో

## విజయ్‌కి సీబీఐ నోటీసులు



**జనవరి 07 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు ఎన్నికలకు ముందు.. ఆ రాష్ట్రంలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. గతేడాది జరిగిన కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో.. తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్‌కి తాజాగా సీబీఐ సమన్లు జారీ చేసింది. ఈనెల 12వ తేదీన ఢిల్లీ విచారణకు హాజరు కావాలని.. సీబీఐ అధికారులు జారీ చేసిన నోటీసుల్లో ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కరూర్ తొక్కిసలాట ఘటన కేసులో జరుగుతున్న ఈ స్వతంత్ర దర్యాప్తు ఇప్పుడు విజయ్ రాజకీయ ప్రయాణంలో కీలక మలుపుగా మారింది. 2025 సెప్టెంబర్ 27వ తేదీన కరూర్ జిల్లాలో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుని.. 41 మంది ప్రాణాలు కోల్పోయారు.

2లో

### నూటికి నూరు శాతం..

## ఈ-క్రాప్ చేస్తున్నాం:

గత ఏడాది మిర్చి సీజన్‌లో చాలా ఇబ్బందులు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం పెట్టామని ఆయన తెలిపారు. 'మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గత ఏడాది విపరీతంగా మిర్చి పండించారు. ధర అధికంగా ఉండటంతో ఎక్కువ సాగు చేశారు. ఈ ఏడాది ఎంత విస్తీర్ణంలో




సాగు చేస్తే మంచి ధరలు ఉంటాయో ఆ స్థాయిలోనే మిర్చి సాగు చేసేలా అవగాహన కల్పించమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. గత ఏడాది 1,90,000 హెక్టార్లలో సాగు చేస్తే ఈ ఏడాది 1,06,000 హెక్టార్లలో సాగు చేశారు'..రైతులు మొక్కజొన్న సాగుకు వెళ్లారు. గత ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి పెట్టినా రుణాలు ఇవ్వలేదుఅబశ్రీశ్రీ. ఈ

2లో

### అమరావతిలో రెండో విడత భూ సమీకరణ..

## ప్రారంభించిన మంత్రి నారాయణ..



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ ఈ ప్రక్రియను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రోజు (బుధవారం) రైతుల నుంచి అంగీకార పత్రాలను అధికారులు స్వీకరిస్తున్నారు ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రైతులు

2లో

## సముద్రం పాలు కావాల్సిన నీటినే వాడుకుంటున్నాం.. గోదావరి జలాల వివాదంపై మంత్రి లోకేశ్ స్పష్టత

నది జలాల వినియోగం విషయంలో గతంలో జరిగిన ఘర్షణలను ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేశారు. కేవలం ఒక టీఎంసీ నీటి కోసం రాష్ట్రాల మధ్య తీవ్ర వివాదాలు చెలరేగడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా నీటి కోసం యుద్ధాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. నదుల ద్వారా వచ్చే ప్రతి చుక్క నీరు ఎంతో విలువైనదని, అపారమైన జలసంపద వృథగా సముద్రంలో కలవకుండా అడ్డుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి వెల్లడించారు. ఈ దిశగా చేపడుతున్న ప్రాజెక్టులు ఎవరికీ నష్టం కలిగించేవి కావని ఆయన భరోసా ఇచ్చారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్తున్న నీటిని ఒడిసి పట్టుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలకు కూడా సహకరించే అవకాశం ఉంటుందని లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నప్పుడు దానిని పొదుపుగా వాడుకోవడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రాంతీయ విభేదాలను పక్కన పెట్టి, సమిష్టిగా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. సముద్రం పాలయ్యే నీటిని వినియోగంలోకి తెచ్చి సాగు, తాగునీటి కష్టాలను తీర్చడమే లక్ష్యమని వివరించారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల విషయంలో అనవసరపు రాజకీయ విమర్శలకు తావులేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రాల మధ్య సయోధ్య ఉంటేనే నదీ జలాల గొడవలకు పరిష్కారం లభిస్తుందని, తాము ఎప్పుడూ చట్టబద్ధమైన వాటాలనే కోరుకుంటున్నామని తెలిపారు. నల్లమలసాగర్ వంటి ప్రాజెక్టులు రాయలసీమ మరియు ఇతర మెట్ట ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ఇందులో ఎవరి హక్కులను కాలరాయడం లేదని ఆయన పునరుద్ఘాటించారు. శాస్త్రీయ దృక్పథంతో నీటిని మళ్లించడం వల్ల ఇరు రాష్ట్రాలకు మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన మధ్యప్రదేశ్ ఎంపీ.. పుంగనూరు నేతలపై ఫిర్యాదు

ఎంపీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీల సంక్షమానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుంలో మధ్యప్రదేశ్ వాసులు గ్రానైట్ మైనింగ్ కోసం అనుమతులు పొందారని, అయితే స్థానిక నాయకులు మైనింగ్ ప్రక్రియను అడ్డుకుంటున్నారని కులస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు.ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారంటూ బెదిరింపులకు దిగుతున్నారని పవన్ కళ్యాణ్ దృష్టికి తెచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. అలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడే వారి పట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. అనుమతులు ఉన్న వారు నిబంధనలు ప్రకారం మైనింగ్ చేసుకునే ప్రక్రియను అధికార యంత్రాంగం చూస్తుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. సదుంలో అనుమతులు పొందిన వారే మైనింగ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు మరోవైపు ఏపీలో తీర ప్రాంత అడవుల రక్షణతో పాటుగా ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి గ్రేట్ గ్రీన్ వాల్,గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరులోపు దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ విభాగాలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు.

## విజయ్‌కి సీబీఐ నోటీసులు

ఈ తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు.. టీవీకే అధినేత విజయ్‌పై కేసు నమోదు చేశారు. తమిళగ వెట్రి కళగం పార్టీ స్థాపించిన విజయ్.. తన రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా కరూర్‌లోని వేలుసామిపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

అయితే ర్యాలీ నిర్వహించే ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం.. మధ్యాహ్నం రావాల్సిన విజయ్.. చాలా ఆలస్యంగా రాత్రి పూట రావడంతో.. అప్పటివరకు వేచి చూసిన ఫ్యాన్స్, పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా ఎగబడటంతో.. తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.కేవలం 10 వేల మందికి సరిపడా సామర్థ్యం ఉన్న ప్రదేశంలో సుమారు 30 వేల మందికి పైగా జనం గుమిగూడడం.. సరైన రక్షణ చర్యలు లేకపోవడం, విజయ్ రాక ఆలస్యం కావడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ తొక్కిసలాట ఘటనపై మొదట తమిళనాడు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ద్వారా విచారణ చేపట్టారు. అయితే.. పారదర్శకమైన దర్యాప్తు జరగాలని బాధితుల కుటుంబాలు కోరడంతో.. ఈ కేసులో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. దీంతో ఈ కరూర్ తొక్కిసలాట కేసును గతేడాది అక్టోబర్‌లో సీబీఐకి అప్పగిస్తూ.. సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీవీకే పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్.. కరూర్ జిల్లా పార్టీ కార్యదర్శి మతియళగన్ వంటి కీలక నేతలను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. ఇప్పుడు నేరుగా టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్‌ను ప్రశ్నించాలని నిర్ణయించింది.విజయ్ స్పందనఅయితే ఈ కరూర్ తొక్కిసలాట ఘటనపై గతంలోనే విజయ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున.. గాయపడ్డ వారికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. మమల్లాపురంలో బాధితుల కుటుంబాలను కలిసి వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా చెప్పారు.

## నూటికి నూరు శాతం.. ఈ-క్రాప్ చేస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు

ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్న మిర్చికి రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి మిర్చి గుంటూరు యార్డుకు వస్తుంది. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలు రికార్డు చేస్తున్నాం. నూటికి నూరు శాతం ఈ-క్రాప్ చేస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను పరిష్కరించాం. నల్లి తామర వైరస్ వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం’ అని మంత్రి పేర్కొన్నారు.

## అమరావతిలో రెండో విడత భూ సమీకరణ.. ప్రారంభించిన మంత్రి నారాయణ..

భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆకాంక్షంచారు. గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్ళడం, నిధులు విడుదల చేయవద్దని వరల్డ్ బ్యాంక్‌కు లేఖలు రాయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు గ్రామాల్లోని అంతర్గత నిర్మాణాలు, రోడ్‌లు, డ్రైన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ సూచించారు హరిశ్చంద్రపురం ఈనాం భూములు విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని, తాడికొండ నియోజకవర్గంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 3 గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యేల విషయంలో ఎథిక్స్ కమిటీ కీలక నిర్ణయం

ఎథిక్స్ కమిటీ సభ్యులు బుధవారం రోజున భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలు రాకుండానే జీతాలు తీసుకుంటున్నారని చర్చించారు. టీఏ, డీఏలు కూడా పొందుతున్నారని భేటీలో ప్రస్తావనకు వచ్చింది.కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు కేవలం సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని.. ఆరుగురు అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే జీతాలు తీసుకుంటున్నారని చర్చించారు. ఈ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలనే అంశం గురించి చర్చ జరిగింది. త్వరలోనే వీరికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది. వివరణ తీసుకున్న తర్వాత.. ప్రజాభిప్రాయం తీసుకుని ఈ విషయంలో ముందుకెళ్లాలని ఎథిక్స్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది.ఎన్డీఏ కూటమి 164 చోట్ల విజయం సాధించగా.. వైసీపీ కేవలం11 సీట్లకు మాత్రమే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సామర్థ్యంలో 10 శాతం సీట్లు రాకపోవటంతో వైసీపీకి ప్రభుత్వం ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. అయితే సభలో ప్రతిపక్షం లేదని.. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకూ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించారు. ప్రతిపక్ష హోదా ఇస్తే ప్రజాసమస్యలపై గళమెత్తేందుకు అవకాశం ఉంటుందని జగన్ చెప్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవటంతో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కావటం లేదు. ఎమ్మెల్సీలు మాత్రం మండలి సమావేశాలకు హాజరవుతున్నారు. ఈ క్రమంలోనే సభకు రాని ఎమ్మెల్యేల విషయంపై ఎథిక్స్ కమిటి భేటీ అయ్యి చర్చించింది. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించింది. వివరణ తీసుకున్న అనంతరం తదుపరి ఏం చర్యలు తీసుకోవాలనే దానిపై ఎథిక్స్ కమిటీ నిర్ణయం తీసుకోనుంది.

## తుమ్మకోట గ్రామంలో ఇరు వర్గాలు సఖ్యతతో రాజీ కుదిరింది




క్రైం కౌంటర్ న్యూస్ రెంటచింతల రిపోర్టర్ బాలరాజు 07/01/26రెంటచింతల మండలం, తుమ్మూరు కోట గ్రామంలో ది. 01-01-2026 తేదీన రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో, మద్యం మత్తులో ూజ కులానికి చెందిన రెండు వర్గాల వ్యక్తుల మధ్య పరస్పర గొడవ జరిగినది. ఈ సంఘటనకు సంబంధించి ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోవడం జరిగినది.తదనంతరం, గ్రామ పెద్దలు మరియు బాధ్యత గల పెద్ద మనుషుల మధ్యస్థతతో ఇరు వర్గాల మధ్య సఖ్యతతో రాజీ కుదిరినది. అయితే, ఈ సంఘటన వలన భవిష్యత్తులో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం లేకుండా ముందస్తు చర్యగా, ఇరు వర్గాలకు చెందిన 37 వ్యక్తుల నుండి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,99,999/- విలువ గల షూరిటీ బాండ్ను సమర్పింపజేసి, రెంటచింతల తహసీల్దార్ గారి ఎదుట హాజరుపరచి బైండ్ ఓవర్ చేయడం జరిగినది.కావున, రెంటచింతల మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అట్టి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచబడదు. శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు కఠినంగా వ్యవహరిస్తాయని ప్రజలు గమనించగలరు. ప్రజలందరూ చట్టాన్ని గౌరవించి, సామరస్యంతో జీవిస్తూ, గ్రామంలో శాంతి వాతావరణం కొనసాగించేందుకు సహకరించాలని కోరడమైనది.

## రైతులకు పాసుపుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి.





పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 7 రిపోర్టర్ సి. రాము : అనంతపురం జిల్లా పెద్ద వడుగూరు, గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీది హక్కు మీది అయినప్పుడు పాసుపుస్తకాలపై రాజకీయ నాయకుల ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. వైసిపి పాలనలో రీసర్వేల పేరుతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు ఉండేవని అన్నారు కూటమి ప్రభుత్వం మళ్లీ భూముల రిసర్వ్ చేసి తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేసిందని తెలిపారు అందు వలన మీ భూమి పత్రాలపై మీ ఫోటోలు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం రీసర్వే పూర్తయిన గ్రామాల రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఈ కార్యక్రమంలో చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ నాగేష్ రెడ్డి, గంగరాజు, ఆవులంపల్లి కేశవరెడ్డి, బాల్ రెడ్డి, గుత్తి అనంతపురం చిన్న గోవిందు, ప్రసాద్ రెడ్డి, పెద్దవడుగూరు పట్టణ అధ్యక్షుడు రామ్ చందర్ రెడ్డి, దిమ్మగుడి సర్పంచ్ రామచంద్ర రెడ్డి, జెడ్డు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలి

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సరైన సమయంలో ఇప్పించాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను ఆయన పర్యవేక్షంచారు. బిడ్డ పుట్టిన దగ్గర నుండి 16 సంవత్సరముల వరకు కూడా వివిధ రకాలైన వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆయన తల్లిదండ్రులకు తెలియజేశారు వ్యాధి నిరోధక టీకాల పట్టి గూర్చి పూర్తి సమాచారం మనకు సమీపంలోని ఆరోగ్య కార్యకర్తలను గాని ఆశా కార్యకర్తను గాని సంప్రదించాలి అన్నారు బీసీజీ టీకా క్షయ వ్యాధి నివారణకు, హెపటైటిస్ బి టీకా కాలేయ వ్యాధి నివారణకు, ఓ పి వి , ఐ పి వి టీకా పోలియో నివారణకు, పెంటా టీకా కోరింత దగ్గు, కంట వాతం, ధనుర్వాతం, వంటి రోగాల నివారణకు, పి సి వి టీకా నిమోనియా నివారణకు, రోటా టీకా అతిసార వ్యాధి నివారణకు, ఎం ఆర్ టీకా తట్టు మరియు పొంగు వ్యాధుల నివారణకు, 10 సంవత్సరములకు 16 సంవత్సరములకు వేసే టిడి టీకా ధనుర్వాతం నివారణకు సహాయపడుతున్నది



అని తెలిపారు. బిడ్డకు 9వ నెల వయసు నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి విటమిన్ ఏ ద్రావణం వేయించుటవలన రేచీకటి రాకుండా కాపాడవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధన రేఖ, ఆరోగ్య కార్యకర్త లావణ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం అవగాహన సదస్సు.




క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.పల్నాడు జిల్లా,దుర్గి మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మాదకద్రవ్య రహిత భారత దేశం కార్యక్రమాన్ని కళాశాల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో మాచర్ల ప్రిన్సిపాల్ సివిల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీ శ్రీనివాస కళ్యాణ్ పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం నివారణకు సూచలు చేశారు.ప్రముఖ అడ్వకేట్ శ్రీ వెంకటేశ్వర్లు మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక చట్టం పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్లు లక్ష్మదేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణు,సుధీర్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్న భాష్యం





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు లకు శంకుస్థాపన . అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీలో డిఎంఎఫ్ నిధులతో 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మరియు సిమెంట్ సైడ్ కాలల నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం నాయకులు తదితరులు శంకుస్థాపన నిర్వహించారు

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన




**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఐసిడిఎస్ కార్యాలయం నందు బుధవారం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఝాన్సీ పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాల నిర్మూలనలో అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే తమ శాఖ పరిధిలో ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సిడిపిఓ ఝాన్సీ చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ స్వాతి కిరణ్, డాక్టర్ వైష్ణవి, ఎంపీడీవో, ఏవో కార్యాలయ సిబ్బంది మరియు సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కంతేటి బ్రహ్మయ్యకు చిరు సత్కారం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అమరావతి సర్కిల్ వారు బుధవారం గుంటూరు నగరం పాలెం వారి ఆఫీసు నందు చిరు సత్కారం చేసి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటమును బహుకరించారు ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# చినరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన పెదకూరపాడు మండల నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల బోర్డు డైరెక్టర్గా బుధవారం సచివాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామానికి చెందిన గుడిపూడి చినరాజు . భారీగా హాజరైన పెదకూరపాడు తెలుగుదేశం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు. ముందుగా గ్రామంలోని ఆర్ సీఎం చర్చి ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి వాహనాలలో బయలుదేరి వెళ్లారు . నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు అర్తి మల్ల రమేష్, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని వెంకట సత్యనారాయణ, బెల్లంకొండ గోపాలరావు, మక్కెనసాగర్, మేదరమెట్ల సౌమిత్, హంద్ర ప్రసాద్, గల్లా శివ నాగరాజు, దాసరి రాంబాబు, ముంతాజ్, గంగినేని లీలావతి, కల్పనా, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు ఉన్నారు

# వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించాలి:

## రాజకీయ,ప్రజా సంఘాల నాయకుల హెచ్చరిక.





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.** పల్నాడు ప్రాంత వాసులకు స్వప్నంగా 7 దశాబ్దాల నుండి మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో బుధవారం జరిగిన నూతన కమిటీ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాటి ప్రాంత వాసులకు వరికపూడిససెల కలగా మిగిలిందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఏడు దశాబ్దాల నుండి ప్రాజెక్టు నిర్మాణపు పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోవటం లేదన్నారు.పాత జీవో నెంబర్ 104 ప్రకారం సుమారు 24,900 ఎకరాలకు సాగు నీటికి అన్ని అనుమతులు వచ్చినా పనులు ఎందుకు ప్రారంభించడం లేదో చెప్పాలన్నారు. కొత్త జీవో 583 ను సాకుగా చూపి 84,500 ఎకరాలకు నిరందిస్తామంటూ, పనులు ప్రారంభంచమంటే అనుమతులు ఇంకా రావలసి ఉందంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు.ప్రాజెక్టు నిర్మాణపు పనులలో జాప్యం నిర్వహిస్తే ఉద్యమించక తప్పదని వారు హెచ్చరించారు. జనవరి 12 నుండి జూన్ 12 వరకు ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తామని అన్నారు.ఐదు నెలల కాలంలో ఇంటింటికి వరికపూడిశెల కరపత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. తర్వాత నిరవధిక నిరాహార దీక్షకైనా వెనుకాడేది లేదన్నారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నూతన కమిటీపై చర్చించి,అనంతరం వరికపూడిశెల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, వరికపుడిసెల జలసాధన సమితి ట్రెజరర్ కుర్రి పున్నారెడ్డి అధ్యక్షులు బత్తుల వీరయ్య , గిరిజన సమాఖ్యరాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్,గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోట నాయక్,ఎం సిపిఐ నాయకులు అబ్రహం లింకన్,విశ్రాంత డిప్యూటీ డిఇఓ గాదె రామకృష్ణ,ఎం సిపిఐ యు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ మాచర్ల,దుర్గి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాలా శివయ్య , దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి, వరకపూడిసెల జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి పల్నాడు శ్రీను, ఎం.ఆర్.పి ఎస్ నాయకులు మాచర్ల దానియేలు,మాచర్ల రూబేను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శ్రీనివాసరావు ముదిరాజ్, సింగాల నరేష్, జెట్టి సంజీవరెడ్డి, బిసి నవచైతన్య నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు డైరెక్టర్ పదవికి అర్హుడు చినరాజు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ బోర్డు డైరెక్టర్ పదవికి అర్హత గల యువ నాయకుడు గుడిపూడి చినరాజు అని , సామాన్య కార్యకర్త స్థాయి నుండి బోర్డు డైరెక్టర్గా ఎదగటం అతనికి తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న అంకితభావం, పెదకూరపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పోరాడిన విధానం, పట్టుదల అతనికి పదవి వచ్చేలా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించిందని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం అన్నారు బుధవారం రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుడిపూడి చినరాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు పదవికి వన్నె తేవాలని నీతి నిజాయితీతో పనిచేసి పార్టీ పేరు నిలబెట్టాలని భవిష్యత్ లో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సురక్ష యోజన పథకాలపై సమీక్ష సమావేశం పాల్గొన్న అధికారులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పిఎం ఎస్బి వై, మరియు పిఎం జెజె వై, సురక్ష యోజన పథకముల గురించి సమీక్ష సమావేశం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ పథకం ఉద్దేశం ప్రమాదవశాత్తు మరణించిన లేక నార్మల్ డెత్ జరిగినా కూడా రెండు లక్షల వరకు బీమా సౌకర్యం కలదని అధికారులు తెలియజేశారు అసంఘటిత కార్మికులు కు ఈ పథకం వర్తిస్తుంది కావున వాటికి సంబంధించి ఇన్సూరెన్స్ గురించి బ్యాంకు మేనేజర్లతో చర్చించడం జరిగింది . ఏపిఎం వెలుగు వారు సంబంధిత పూర్తి వివరాలు ఈ సమీక్ష సమావేశంలో వివరించారు కార్యక్రమంలో క్రోసూరు మండల పరిధిలోని అందరూ బ్రాంచీ మేనేజర్లు మరియు ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో, ఏవో , ఏపీవో మరియు తదితరరులు పాల్గొన్నారు


# ప్రజా సేవే నా లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే భాష్యం





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వినూత్నమైన కార్యక్రమం ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని అమరావతి మండలం నెమలికల్లులో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని కచ్చితంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశిస్తున్నారు. గ్రామాలలో గత 31 32 రోజులుగా రెవిన్యూ సమస్యలు ఎక్కువగా కనబడడంతో రెవెన్యూ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశాలు ఖరాఖండిగా జారీ చేస్తున్నారు. మీ వల్ల కాకపోతే చెప్పండి పది రోజులు మీ మండలాల్లో నేను వచ్చి పరిష్కరిస్తానని ప్రజల ముందే అధికారులను నిలదీస్తున్నారు. తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కరించారు. ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే చెప్పారు ఈ కార్యక్రమంలో అమరావతి మండలం తాసిల్దార్ డానియేలు, ఎంపీడీవో టి .పార్వతి మండల అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ ఎంపీపీ పెనుముచ్చు రామకృష్ణ, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఎస్సీలకు తెలుగుదేశం పార్టీలో పెద్దపీట నందిగం ఆశీర్వాదం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీలకు తెలుగుదేశం పార్టీలోనే సముచిత స్థానం దక్కుతుందని పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం బుధవారం అన్నారు . ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా గుడిపూడి చిన్న రాజు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్న రాజుకు అభినందనలు తెలిపారు అచ్చంపేటలోని ఆయా గ్రామాలలోని కోనూరు గ్రామ కమిటీ అధ్యక్షులు సోమ వెంకట్రావు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు సోమావలి, బీసీ నాయకులు పలకలూరి బొలయ్య, యండ్రపల్లి అశోక్, గంధం రాజేష్, నందిగం నాగరాజు, నేలపాటి వేదాద్రి, దారా దేవిద్రాజ్, ఏకుల చిన్న, నీలంబ్రం, ఆరే నాగమల్లేశ్వరరావు, ఆరే సుబ్రహ్మణ్యం తదితరులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

# అనధికార లేఅవుట్ తో ప్రభుత్వ ఖజానాకు గండి.! అధికారులు పట్టించుకోకపోవడమే కారణమా.?



(బెల్లంకొండ)( క్రైమ్ కౌంటర్)( నాయక్) మండలంలోని అడ్డరోడ్డు చుట్టుపక్కల కొందరు రియాక్టర్లు యదేచ్ఛగా అక్రమంగా లేఔట్లు వేశారు.అనధికార లేఅవుట్లపై అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు తమ పనులను పూర్తికానిచ్చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు వీటిపై కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో మండలంలోని గంగిరెడ్డి పాలెం పంచాయితీ పరిధిలో ప్రభుత్వ ఖజానాకు గండి పడింది.గంగిరెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద నూతనంగా లేఅవుట్ విస్తరించి అమ్ముడు పోతుందని పలువురు చర్చించుకోవడం విశేషం..! అయితే ఈ లేఔట్ అగ్రికల్చర్ ల్యాండ్ కు చెందింది.కాబట్టి దానిని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా మార్చి అధికారుల నుండి అనుమతి పొందాకే లేఅవుట్లుగా మార్చుకోని విక్రయాలు జరపాలి.అయితే ఈ పంచాయతీలో అగ్రికల్చర్ ల్యాండ్ ను నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా మార్చుకోకుండానే అధికారుల అనుమతి లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారి తమ పనులు కానించేశారని వారి..వీరి..నోట మాట..ప్రధానంగా పంచాయతీ నందు అనుమతి తీసుకోకుండానే విక్రయాలు జరిపారని పలువురు పేర్కొన్నారు.పంచాయితీకి చెల్లించాల్సిన సుంకం ఎగ్గొట్టారని సమాచారం.ఇదే కాకుండా నిర్మాణాలకు కలెక్టర్ నుండి అప్రూల్ మరియు కన్వర్షన్ ధృవీకరణ అవసరము.ఇందులోనూ పంచాయితీకి చెల్లించాల్సిన లక్షలాది రూపాయల సుంకం ఎగ్గొట్టి సునాయాసంగా విక్రయాలు చేపట్టారు.అయినా పంచాయితీ ఖజానాకు చిల్లిగవ్వ కూడా కట్టకుండా గండి కొడుతున్నారని ప్రజారోపణలున్నాయి.ఇంత జరుగుతున్న పంచాయితీ సంబంధించి అధికారులు పట్టించుకోవడం లేదు.దీంతో పంచాయితీ ఆదాయంతో పాటు అభివృద్ధి కుంటు పరుస్తున్నారని అభియోగాలు ఉత్పన్నమవుతున్నాయి. పంచాయితీలో నెలకొన్న ఎగవేతలపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు పాటించకపోతే చర్యలు :ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా లేఅవుట్లు వేసిన వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.డిప్యూటీ ఎంపీడీవో–కే,గిరిరెడ్డి


# బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు మరణించిన సంఘటనలో ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబీకులను పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఆయన వెంట సీనియర్ నాయకులు కంచేటి సాయి , మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తను ఉన్నత పదవులతో గౌరవించే పార్టీ తెలుగుదేశం సామిత్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : కార్యకర్తలను ఉన్నత పదవులలో కూర్చోబెట్టి పార్టీగా తెలుగుదేశం పార్టీకి ప్రపంచంలోనే గుర్తింపు ఉందని పెదకూరపాడు మండల టిడిపి యువ నాయకులు సామిత్ చౌదరి బుధవారం అన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా గుడిపూడి చిన రాజు ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన రాజుగారు పార్టీ అంటే కసిగాల నాయకుడని, గెలుపు కోసం పార్టీ బలోపేతం కోసం ఎంత దూరమైనా వెళ్తాడని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డ నాయకుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని రాష్ట్రంలో ఎక్కడ ఎవరు పార్టీ కోసం పని చేస్తున్నారో క్షణ్ణంగా చూసే పార్టీ తెలుగుదేశమేనని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డా వారిని వదులుకోదని ఉన్నత స్థాయి పదవులతో గౌరవించి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు . రాష్ట్ర కమ్మ సంక్షమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాదేండ్ల బ్రాహ్మం చౌదరితో కలిసి చినరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో చినరాజు మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు

# ల్యాండ్ పూలింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్, పొంగులేటి కలెక్టర్,



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండలం ఎండ్రాయి గ్రామంలో జరిగిన ల్యాండ్ పూలింగ్ కార్యక్రమంలో మంత్రి నారాయణ , కలెక్టర్ కృతికా శుక్లా , సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .మొదటిరోజు పూలింగ్ కి 290 ఎకరాలు ఇచ్చిన గ్రామ రైతులు.తన 28 ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ ఇచ్చిన రైతు యార్ల శ్రీకాంత్ రైతుల డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి,ఎమ్మెల్యే.ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా జరుగుతుందని రైతులకు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే. ఏ రైతుకి అన్యాయం జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి, ఎమ్మెల్యే. ల్యాండ్ పూలింగ్ ద్వారా మన ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని తెలిపిన ఎమ్మెల్యే. అభివృద్ధి ప్లాట్లు, మౌలిక సదుపాయాలపై పూర్తి వివరాలు రైతులకు వివరించిన మంత్రి, ఎమ్మెల్యే.ప్రజలకు నమ్మకం కలిగే విధంగా, చట్టబద్ధంగా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఆర్డీవో గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.